క్లుప్తంగా

వైఎస్సార్ యంత్ర సేవా పథకం రైతులకు వరం



యంత్ర పరికరాలను అందజేస్తున్న ఏఓ

చిల్లకూరు: వైఎస్సార్ యంత్ర సేవా పథకం రైతులకు ఎంతో ఉపయోగకరం అని ఏఓ గూడూరు భవానీ తెలిపారు. చిల్లకూరు–1, 2, నెలబల్లిరెట్టపల్లి ఆర్బీకేల పరిధిలోని సీహెచ్‌సీ రైతు గ్రూపులకు మంగళవారం వ్యవసాయ పరికరాలను అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి, వారికి రాయితీపై వ్యవసాయ పరికరాలను అందిస్తున్నామని, దీనికి ఎన్‌డీసీ బ్యాంకు సహకారం అందిస్తుందని తెలిపారు. అనంతరం స్ప్రేయర్లు, ట్రాక్టర్ నాగళ్లు, రోటావేటర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మనోహర్, శివశంకర్, చెంచుకృష్ణయ్య, కిరణ్మయి పాల్గొన్నారు.

వైభవంగా చక్రస్నానం



చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

గూడూరు: స్థానిక కరణాల వీధిలో ఉన్న చెన్నకేశవస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం చక్రస్నానం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం చేశారు. అనంతరం దేవాలయ ఆవరణలోని పుష్కరిణిలో చక్రస్నానం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, పుష్కరిణిలో స్నానమాచరించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కూలీల సంఖ్య పెంచాలి

చిల్లకూరు: ఉపాధి హామీ పథకం పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ గోపినాథ్ సూచించారు. మండల ఉపాధి కార్యాలయంలో మంగళవారం ఉపాధి క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 30 పంచాయతీల్లో కూలీలు 6 వేల మంది వరకు పని చేయాల్సి ఉందని, ప్రస్తుతం 4,500 మంది మాత్రమే పని చేస్తున్నారని, మిగిలిన వారిని కూడా పనికి వచ్చేలా అవగాహన కల్పించి, లక్ష్యం సాధించాలని చెప్పారు. ఉపాధి ఏపీఓ గిరి పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

చిల్లకూరు: సచివాలయ వ్యవస్థలో పని చేసే సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం పాటిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్ హెచ్చరించారు. మండలంలోని చేడిమాల సచివాలయాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. పూర్తి స్థాయిలో సిబ్బంది లేక పోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆర్ఐ రమ్యస్వాతి తదితరులు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయించాలి

ఓజిలి: ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ప్రతి ఇంటిని లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ మణెమ్మ, ఏఈలు సుమన్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ వితరణ



వాటర్ ట్యాంకర్‌ను అప్పగిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

వెంకటగిరి: నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, వైస్ చైర్మన్ బాలయ్య, నేతలు చిట్టేటి హరికృష్ణ, న్యాయవాది లక్కమనేని కోటేశ్వరరావు మున్సిపల్ అధికారులకు వాటర్‌ట్యాంక్‌ను అందజేశారు.

భూ సేకరణ వేగవంతం చేయాలి

గూడూరు: సాగరమాల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని ఆర్డీఓ కిరణ్‌కుమార్ తహసీల్దార్లను ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆయన తహసీల్దార్లు, ఆర్‌ఐలు, వీఆర్‌ఓలు, సర్వేయర్లతో సమావేశమయ్యారు. సాగరమాల ప్రాజెక్టుకు సంబంధించి, లబ్ధిదారులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, తదితర విషయాలపై చర్చించారు.

సన్నకారు రైతులకు న్యాయం చేస్తాం



భూములను పరిశీలించేందుకు వెళుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గూడూరురూరల్: ప్రభుత్వ భూమి సాగు చేసుకునే సన్న, చిన్న కారు రైతులందరికీ న్యాయం చేస్తామని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. రూరల్ పరిధిలోని తిరువెంగళాయపల్లెలో మంగళవారం రైతులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని అధికారులతో కలసి పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట ఇరిగేషన్ ఈఈ సురేష్‌బాబు, తహసీల్దార్ లీలారాణి, సర్వేయర్ రామ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

క్రీడలపై దృష్టి సారించాలి

గూడూరు: విద్యతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలోని ఏసీఏ సబ్ సెంటర్‌లో మంగళవారం వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అల్లూరు ఆదిశేషారెడ్డి రోటరీ ట్రస్టు ఫర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మేనేజింగ్ ట్రస్టీ జనార్దన్‌రెడ్డి, క్రికెట్ అసోసియేషన్ మాజీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి. గూడూరు క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు కే మునిగిరీష్, కార్యదర్శి టీ నాగేశ్వరరావు, కోచ్ లవకుమార్, సుబ్రమణ్యం, మహేష్ పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే సీఎం లక్ష్యం



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట రూరల్: ప్రజా సంక్షేమమే సీఎం జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం కోటపోలూరు 1,2 సచివాలయాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సుమారు 250 కుటుంబాలను పలకరించి, సంక్షేమ పథకాల బుక్‌లెట్లు లబ్ధిదారులకు చదివి వినిపించి, అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని ఆశీర్వదించి, మరోసారి జగనన్నను సీఎం చేయాలని కోరారు. ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకున్న ప్రభుత్వం తమదేనన్నారు. జాతీయ రహదారి సమీపంలో కోటపోలూరు క్రాస్ రోడ్డు వద్ద గిరిజన కాలనీల్లో ప్రజలు తమకు విద్యుత్, తాగునీటి సమస్యలున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కారించాలని ఆదేశాలు జారీ చేశారు. పడమటి దళిత వాడలో పైపులైన్లు,కొళాయిలు, సీసీ రోడ్డును ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రారంభించారు. మన్నేముత్తేరి పంచాయతీలోని సందర్శించి, ఆర్వో ప్లాంట్, డ్రైనేజీ సిస్టమ్‌ను ప్రారంభించారు. ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బద్దెపూడి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమం అమలు



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

కలువాయి: రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలువాయి మండలం పర్లకొండలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జగనన్నకు చెబుదాం 1902 అనే కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను విన్నవించుకునే కొత్త కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు పంగా పెంచలనరసారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సంకల వెంకటేశ్వర్లు, సర్పంచ్ పామూరు కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

జనార్దన్‌రెడ్డి సేవలు ఆదర్శం

- ఘనంగా వర్ధంతి



మాజీ ముఖ్యమంత్రి జనార్దన్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వాకాడు/కోట/వెంకటగిరి/రాపూరు/సైదాపురం/వెంకటగిరి రూరల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తొమ్మిదో వర్ధంతిని వాకాడులోని నేదురుమల్లి నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తనయుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తన తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పాల్గొన్నారు.

- కోట మండలం విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో జనార్దన్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు.
- వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లాలో నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు.
- రాపూరులో జనార్దన్‌రెడ్డి చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ నేతలు నివాళులర్పించారు.
- సైదాపురంలో మంగళవారం నేదురుమల్లి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.
- వెంకటగిరి రూరల్ మండలం ఉప్పరపల్లెలో వైఎస్సార్ సీపీ నేత సంపూర్ణ ఆధ్వర్యంలో జనార్ధన్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు.
- బాలాయపల్లె మండలం జయంపులో వెందోటి కార్తీక్ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్ర జీవులకు ముప్పే



ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న అటవీ అధికారులు, పోర్టు భద్రతా సిబ్బంది

చిల్లకూరు: పర్యాటకులు సముద్రం తీర ప్రాంతాల్లో వదలి వెళ్లే ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రంలోని జీవరాశులకు పెను ప్రమాదం ఉంటుందని, వాటిని కాపాడుకునేందుకు పర్యాటకులు సహకారం అందించాలని అటవీ అధికారులు కోరారు. మంగళవారం అటవీ అధికారుల బృందం, అదానీ పోర్టు సెక్యూరిటీ బృందాలతో కలసి తీర ప్రాంతంలోని గుమ్మళ్లదిబ్బ నుంచి తీగపాళెం వరకు ఉన్న సముద్రం ఒడ్డున ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి వేసే కార్యక్రమం నిర్వహించి, స్థానికులకు అవగాహన కల్పించారు. తమ్మినపట్నం అటవీ సెక్షన్ అధికారి గాయం శ్రీనివాసులు మాట్లాడుతూ సముద్రంలో జీవించే పలు రకాల జీవరాశులు ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారం తీసుకోవడంతో మృతి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం సెక్షన్ అధికారి ఎస్‌కే అమీనయ్య, వరగలి బీట్ అధికారి గోపాకృష్ణ, అదానీ పోర్టు భద్రతా అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

‘జగనన్నకు చెబుదాం’తో సమస్యల పరిష్కారం



పెళ్లకూరు: మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి

గూడూరురూరల్: జగనన్నకు చెబుదాం కార్యక్రమంతో సమస్యల పరిష్కారం అవుతాయని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి అన్నారు. గూడూరు మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. పట్టణ, రూరల్ సీఐలు హాజరత్‌బాబు, దశరథరామారావు, రెండో పట్టణ సీఐ వెంకటేశ్వరరావు, సెబ్ సీఐ విజయకుమార్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వినతుల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం

కలువాయి: సంతృప్తికర స్థాయిలో ప్రజల వినతులను పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ అప్పాజీ అన్నారు. మండల కార్యాలయంలో మంగళవారం జగనన్నకు చెబుదాం వీసీని ప్రజాప్రతినిధులు, అధికారులు వీక్షించారు. జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, ఎస్ఐ మహేంద్ర, ఏఈ విజయలక్ష్మి, ఏపీఎం స్రవంతి, వైద్యాధికారి సురేంద్రబాబు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు

పెళ్లకూరు: వైఎస్సార్ సీపీ పాలనలో రాష్ట్ర ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు, సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో నేరుగా అందుతున్నాయని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, డీఎల్‌పీఓ వెంకటరమణ, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఏఈ ప్రకాష్, ఈఓపీఆర్‌డీ విజయమ్మ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

నాయుడుపేటటౌన్: సమస్యల పరిష్కారానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వీ శ్రీనివాసరావు కోరారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

సరస్వతీపుత్రులకు సత్కారం





వెంకటగిరి: బహుమతి అందజేస్తున్న దొంతు శారద, పెళ్లకూరు: నగదు అందజేస్తున్న హెచ్‌ఎం

వెంకటగిరి: పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద తన సొంత నిధులతో ప్రోత్సాహకాలు అందజేశారు. మంగళవారం గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. రూ. 5వేలు, రూ.3వేలు, రూ.2వేలు వంతున నగదు అందజేశారు. ఎంఈఓ వెంకటేశ్వర్లు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ తులసి, కౌన్సిలర్ పూజారి లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు


పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు కనబరిచి ప్రతిభ చాటిన సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులను జిల్లా సంక్షేమశాఖ అధికారి వి చెన్నయ్య అభినందించారు. ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ ఎం లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: చెంబేడు జెడ్పీ హైస్కూలులో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్కూలులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎస్ సౌమ్య, పీ కృష్ణవేణి, ఎల్ పర్వేష్, ఎల్ జశ్వితతో పాటు ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ హెచ్‌ఎం శంకరయ్య, ఉపాధ్యాయులు నాగరాజ, మోహన్‌కృష్ణ ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు శివనాగరాజ, బాబు, పరంధామయ్య, పీసీ చైర్మన్ యోగీశ్వరయ్య పాల్గొన్నారు.

అభినందించిన ఉపాధ్యాయులు

సూళ్లూరుపేట: పట్టణంలోని బాలికల జెడ్పీ హైస్కూల్‌లో పది పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు ఉపాధ్యాయులు, సిబ్బంది మంగళవారం శాలువాలు కప్పి సన్మానించారు.



సూళ్లూరుపేట: విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వాస్పత్రుల్లోనే కాన్పులు సురక్షితం

పెళ్లకూరు: ప్రభుత్వాస్పత్రుల్లోనే కాన్పులు సురక్షితమని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఉమా అన్నారు. మంగళవారం గర్భిణీల దినోత్సవం సందర్భంగా పలువురు గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పులు సురక్షితంగా చేయడంతోపాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని అందుబాటులో ఉన్న ఆశా వర్కర్, ఏఎన్ఎం సహకారంతో వైద్యుల సలహాలు పాటించడంతో తల్లీబిడ్డకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. హైరిస్క్ గర్భిణుల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రాణహాని లేకుండా కాపాడుకోవచ్చన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంకమ్మ పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ కమిటీ, నాయుడుపేట, తిరుపతి జిల్లా

బహిరంగ వేలము ద్వారా షాపులు కేటాయించుటకు ప్రకటన

ఆర్.సి.నెం.39/2023　　తేదీ: 09-05-2023

వ్యవసాయ మార్కెట్ కమిటీ, నాయుడుపేటకు సంబంధించిన మార్కెట్ యార్డు (L.A సాగరం, శ్రీకాళహస్తి బైపాస్ రోడ్) రోడ్డు వైపున నిర్మించిన 11' 3" x 9' 3" సైజు గల ఏడు షాపులను **తేది. 16-05-2023న ఉదయం 11.30 గంటలకు** వ్యవసాయ మార్కెట్ కమిటీ, నాయుడుపేట కార్యాలయము నందు శ్రీయుత ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప వారి సమక్షములో బహిరంగ వేలము ద్వారా కేటాయించబడును. ఒక్కొక్క షాపునకు **రూ.2,000/-** కనీస మొత్తము నెల అద్దెగా నిర్ణయించబడినది. బహిరంగ వేలములో పాల్గొను వారు ఒక్కొక్క షాపునకు **రూ.100.00** చెల్లించి దరఖాస్తు ఫారము పొంది **తేది.15-05-2023న సాయంత్రం 5.00 గంటల** లోపు ధరావత్తు సొమ్ము కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, నాయుడుపేట పేరున డిమాండ్ డ్రాఫ్ట్ / బ్యాంకర్ చెక్కు ద్వారా దరఖాస్తుతో పాటు సమర్పించవలెను. ధరావత్తు సొమ్ము, నియమ నిబంధనలు తదితర ఇతర వివరములకు కార్యాలయపు పని వేళలలో కార్యదర్శి వారిని సంప్రదించవలెను.

శ్రీమతి వి.సుబ్బరత్నమ్మ, కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, నాయుడుపేట
శ్రీ తంబిరెడ్డి జనార్ధన రెడ్డి, చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, నాయుడుపేట

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిరా భవన్ రోడ్డు, నెల్లూరు జిల్లా.

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యునిసియల్‌టి బెంచ్-2 చెన్నై వారి ఉత్తర్వు తేది.09-11-2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ... [illegible]

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిరా భవన్ రోడ్డు, నెల్లూరు జిల్లా.

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

[illegible]

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

[illegible]